ప్రకాశం జిల్లా తేది:12.10.2024

**విజయదశమి అందరికీ అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**విజయదశమి పండుగను పురస్కరించుకొని ఘనంగా ఆయుధాలు మరియు వాహనాలకు ఆయుధ పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ గారు**

ప్రజా శ్రేయస్సు కోసం పోలీసులు అహర్నిశలు కష్టపడి విధులు నిర్వహిస్తూన్నారు. విధి నిర్వహణలో భాగంగా నిత్యం వాడే ఆయుధాలు, వాహనాలకు శనివారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ఎస్పీ గారు సతీసమేతంగా పాల్గొని పూజాలు నిర్వహించారు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ రోజున ఆనవాయితీగా చేయు ఆయుధపూజను ప్రకాశం జిల్లా ఎస్పీ గారు తెలుగు సంప్రదాయక దుస్తులు ధరించి వేద మంత్రాల నడుమ నిష్టతో, శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ అదికారులు, సిబ్బంది దినసరి చర్యల్లో ఉపయోగించే పలు రకాల ఆయుధాలు, వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేసి ప్రకాశం జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బంది మరియు ప్రజలకు, యావన్మందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా విధులు నిర్వహించాలన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసులకు ఆయుధాలతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని, పోలీసు వ్యవస్థలో ప్రతివ్యక్తి ఆయుధాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మనిషిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసే వాహనాలకు అంతే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే ప్రతిఏటా విజయదశమి సందర్భంగా ఆయుధపూజను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది సఫలీకృతమవ్వాలని, జిల్లా పోలీసు శాఖ అన్ని విషయాలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

అనంతరం ప్రకాశం జిల్లాలో ఎఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్సై లు ఓ.రవి కుమార్, శివ రామకృష్ణ ప్రసాద్ ఆర్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ గారు శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతి పొందడం చాలా గొప్ప విషయమని, బాధ్యతను మరింత పెంచుతుందని, అంకితభావంతో పనిచేసి పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.









